www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 18 | ఆదివారం, 7 జూన్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 18 | SUNDAY, JUNE 7, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

### పశ్చిమాసియా ఘర్షణలు..
## ఆర్థిక సలహా మండలితో ప్రధాని మోడీ సమావేశం

న్యూఢిల్లీ, జూన్6: పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీకి అధ్యక్షత వహించారు. శనివారం పీఎం'ఆర్థిక సలహా మండలితో సమావేశయ్యారు. యుద్ధం ముగింపుపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో యుద్ధ ప్రభావాన్ని తగ్గించే చర్యలపై చర్చించినట్లు సమాచారం. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడం, బయటి నుంచి వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే సామర్థ్యాన్ని పెంచడం, వ్యాపారాలకు మరింత అనువైన మిగతా 2లో..

### వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం..
## బ్లూకలర్ జాబ్స్

- పరిస్థితులకు అనుగుణంగా యువత స్కిల్ అలవర్చుకోవాలి
- జలవనరులను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు
- డ్రగ్స్ నివారణకు ఈగిల్ ఫోర్టస్ ఏర్పాటు
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్6: ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలని సీఎం తెలిపారు. జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు. ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతే కాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన మిగతా 2లో..




### అష్టదరిద్రులు అడ్డంపడ్డా
## అభివృద్ధి ఆగదు

- ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తాం
- వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం
- ఈ నెల 15లోగా వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తా
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రంగారెడ్డి/కోహెడ, (వార్త వేదిక సూర్య)-జూన్6: రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సవికృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించినప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆరఆరఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆరఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆరఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా మిగతా 2లో..

### రూ.1,474 కోట్ల ప్రాజెక్టులకు
## నేడు సీఎం శంకుస్థాపన

- ఉప్పల్ భగాయత్‌లో ఎంఎంసీ కార్యాలయ భవనం, కంటోన్మెంట్‌లో 'ఏఓసీ రోడ్లు', ఎల్‌బీనగర్‌లో వంతెన పనులకు శ్రీకారం
- ఉప్పల్‌లో 100 పడకల ఆస్పత్రికి కూడా.. క్యూర్-1 యాప్ ఆవిష్కరణ
- రేపు సీఎంసీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- సీఎం చేతుల మీదుగానే బాచుపల్లిలో ఫ్లైఓవర్ ప్రారంభం..



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 6: మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం 5 గంటలకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.1,474 కోట్లతో మూడు వేర్వేరు అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. ఎంఎంసీ ఏర్పడి నాలుగు నెలలు కావస్తున్న నేపథ్యంలో మొదటిసారి భారీ ఎత్తున ప్రాజెక్టుల ప్రారంభానికి కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇందులో ప్రధానంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ (ఏఓసీ) రోడ్లకు ప్రత్యామ్నాయ రహదారులు నిర్మించనున్నారు. దీనికి సంబంధించి రూ.960 కోట్లతో రహదారుల నిర్మాణానికి ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయ్యింది. అలాగే ఎల్‌బీనగర్‌లోని టీకేఆర్ కళాశాల జంక్షన్ నుంచి గాయత్రినగర్, మందమల్లమ్మ జంక్షన్ల వరకు రూ.416 కోట్లతో ఆరు లేన్ల (బై డైరెక్షనల్) వంతెన నిర్మించనున్నారు. ఇక ఎంఎంసీకి నూతన కార్యాలయ భవనానికి ఉప్పల్ భగాయత్ లే అవుట్‌లో ప్రభుత్వం 10 ఎకరాల స్థలం కేటాయించింది. ఈ భూమిలో స్టిల్ట్ ప్లస్ ఐదంతస్తుల భవనం నిర్మించేందుకు డిజైన్ సిద్ధం చేశారు. 30 వేల చదరపు అడుగుల్లో భవన నిర్మాణం జరగనుంది. 10 ఎకరాల్లో 25 నుంచి 30 శాతం భవన నిర్మాణం కోసం వినియోగిస్తామని, మిగతా స్థలంలో పచ్చదనం పెంచడానికి చర్యలు తీసుకుంటామని ఓ అధికారి తెలిపారు. ఔటర్ రింగు రోడ్డు పరిధిలో ఉన్న ప్రాంతానికి సంబంధించిన కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్)కి సంబంధించిన కొత్తగా క్యూర్-1 పేరుతో రూపొందించిన మొబైల్ యాప్‌ను సీఎం మిగతా 2లో..



## సెమీకండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

- మలేషియా ప్రతినిధి బృందందతో మంత్రి శ్రీధర్ బాబు

2లో..



2లో..

### మహిళా ప్రయాణికులకు
## ఇక 'స్త్రీ రైడర్లు'

- గిగ్, డెలివరీ రంగాల్లోకి మహిళలు..
- 'స్త్రీ రైడ్' కార్యక్రమాన్ని ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్
- తొలి విడతలో 55 మందికి డ్రైవింగ్ శిక్షణ, ఉపాధి కల్పన
- ఈ-బైక్, ఈ-ఆటోల పంపిణీ

### రూ.లక్ష కోట్ల
## భూ దోపిడీ!

- సీఎం సోదరులు, మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు బందిపోట్లలా దోచుకుంటున్నారు
- భూదందాలను ఆధారాలతో బయటపెడతా
- 10ఎకరాల శిఖం భూమిని పవన్ తిరిగిచ్చేయాలి
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత



2లో..

### 2-3 రోజుల్లో
## రాష్ట్రానికి నైరుతి

- ఈ నెల 12 వరకు వర్షాలు.. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వర్షం
- హైదరాబాద్ నగరంలో భారీ వర్షం..
- జలమయమైన రహదారులు
- చురుగ్గా కదులుతున్న రుతుపవనాలు..
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు
- ఏపీకి రుతుపవనాల రాక



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్6: రాబోయే 2-3 రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని కొన్ని ప్రాంతాలు, తమిళనాడుతో పాటు ఈశాన్య రాష్ట్రాలకు నైరుతి విస్తరించే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 12 వరకు అన్ని జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈమేరకు రాష్ట్రానికి యెల్లో అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు శనివారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షం కురిసింది. ముఖ్యంగా హైదరాబాద్ నగరాన్ని వర్షం ముంచెత్తింది. పలుచోట్ల మూడు నుంచి నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మియాపూర్‌లో 4.3 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డు అయింది. అలాగే నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. దేవరకద్రలో అత్యధికంగా 5.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక ఖమ్మం జిల్లా మధిరలో అత్యధికంగా 42.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. ఇప్పటి దాకా వేడి తీవ్రత, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న హైదరాబాద్ నగర వాసులు మిగతా 2లో..



## 208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష

2లో..

- సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలతో జాగ్రత్త
- జిల్లాల కలెక్టర్లకు సిఎస్ రామకృష్ణారావు దిశానిర్దేశం

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
ఆదివారం
7 జూన్, 2026
సంపుటి: 2 | సంచిక: 18
Follow:

# అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు

(మొదటి పేజీ తరువాయి)


ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం

కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు.ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు.

చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆరఆరఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు. ఔర్ ఏక్ బార్.. కాంగ్రెస్ సర్కార్.. తమ నినాదమని ఉద్ఘాటించారు. అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. ఎంతమంది అడ్డం పడినా అభివృద్ధి పనులు ఆగవని తేల్చిచెప్పారు. సదుపాయాలు ఉంటేనే అంతర్జాతీయ స్థాయి నగరం అవుతుందని తెలిపారు. 'కారు' పూర్తిగా చెడిపోయి కార్ఖానాలో ఉంది. ఎన్ని మరమ్మతులు చేసినా.. చెడిపోయిన ఆ కారు ఇక పనికిరాదు. కేసీఆర్ కుర్చీ వేసుకొని కూర్చొని.. పాలమురు‘రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పారు. కానీ.. గెలిచిన తర్వాత పట్టించుకోలేదు. మేం అభివృద్ధి చేస్తుంటే.. అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తామని బీఆరఎస్ చెబుతోంది. కాలుష్యం వెదజల్లే ఫార్మాసిటీ వద్దని.. ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన 500 కంపెనీలు తీసుకురావాలని యత్నిస్తున్నాం. బీఆరఎస్ నేతలు దశాబ్దంలోనే శతాబ్దానికి సరిపడా విధ్వంసం చేశారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కొనలేని మోదీ గద్దె దిగాలి. రాహుల్ గాంధీని ప్రధాని చేసి.. మొత్తం ధాన్యాన్ని కేంద్రంతో కొనిపిస్తా. పాలమురు‘ రంగారెడ్డికి జాతీయ హోదా తెస్తా. మెట్రో విస్తరణకు, ఆరఆరఆర్‌కు వెంటనే నిధులు తీసుకొస్తా అని సీఎం అన్నారు.

## వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం.. బ్లూకలర్ జాబ్స్

(మొదటి పేజీ తరువాయి)

ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోందన్నారు. తనను మభ్యపెట్టడం అంత ఈజీ కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనలో కామన్ సెన్స్ అనేదే ముఖ్యమని.. కామన్ సెన్స్‌తో సమస్యలు పరిష్కారం చేసేవే ఎక్కువ అని తెలిపారు. తాను కేసీఆర్ విడియా పీపుల్స్‌ను కూడా విడియా సమావేశానికి పిలుస్తానన్నారు. వాళ్ళ మైండ్ సెంట్ ఏంటో తెలుసుకుంటానని చెప్పారు. తనకు వేరే ఏ పని లేదని.. 16 నుంచి 18 గంటలు పని చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. అందుకే మెస్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనేది తన లక్ష్యమని చెప్పారు. తాను కొద్ది మంది జర్నలిస్టులతో రాత్రి సమయంలో మాట్లాడతానని, పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటా అన్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా చూస్తానని, దాని నుంచి కూడా కొంత సమాచారం వస్తుందన్నారు. పేదలు చెరువు పరిసరాలు ఆక్రమించుకున్నారు అంటే అర్థం చేసుకుంటానని.. కానీ పెద్ద వాళ్ళు కూడా చెరువులను అక్రమిస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. హైడ్రా వచ్చాక.. ఎవరైనా ఇప్పుడు ధైర్యం చేస్తారా అడగండి. చెరువు కబ్జా చేయడానికి ఆలోచన చేస్తారేమో అని నిలదీశారు. ఓ వైపు క్యాస్టిజం వద్దంటం. మరో వైపు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వేరే హాస్టల్స్ పెడుతుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడుతున్న. అందరూ అందులో చదువుకోవాలి. సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ అమలు చేసింది మేమే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేదు. ఓబీసీ జనాభా లెక్కలు కూడా లేవు. తెలంగాణలో ఆ లెక్కలు కూడా తేల్చేశాం. వెనకబాటు తనం, ఆర్థిక పరమైన అంశమే కాదు. విద్యా, సామాజిక అంశాలు. మేము పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. మేము పిల్లని ఇంటి నుంచి స్కూల్ వరకు వాహనాలు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ ఏడాది ప్రభుత్వం స్కూల్స్‌లో లక్ష మంది విద్యార్థుల సంఖ్య పెరిగింది. ట్రాన్స్‌పోర్టేషన్, బ్రేక్‌ఫాస్ట్, ఏర్పాటు చేస్తున్నాం. మా నాన్న రైతు. అందుకే మేము గోచి కడతాం పంచెలు, దోతీలు కూడా కడతాం. మా ఆహార్యం అలాగే ఉంటుంది.ఫ్రెండ్లీ మ్యాచ్ లాగే.. నా పొరుగు రాష్ట్రాలతో ఉంటా. హైడ్రా లాంటి ఆలోచన అన్ని రాష్ట్రాలకు అవసరం లేదు. మెట్రో పాలిటన్ సిటీలకు అవసరం. మహిళా రిజర్వేషన్‌కి మేం హక్కుదారులం. మహిళను రాష్ట్రపతి, ముఖ్యమంత్రులను చేసింది మేమే. సోనియా గాంధీ మహిళలకు రిజర్వేషన్ కోసం ప్రయత్నం చేశారు. మోడీ పొలిటికల్ ఫార్ములా వాడుతున్నారు. మేము నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్‌లకు వ్యతిరేకం కాదు. మోడీ చేస్తున్న ఆలోచనకి వ్యతిరేకం. తెలంగాణ, కర్ణాటకలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారు. కానీ కేంద్ర కేబినెట్‌లో ప్రధాన కేంద్ర మంత్రి పదవులు లేవు. ఢిల్లీలో దక్షణాది ఎంపీలు సెకండ్ గ్రేడ్ పీపుల్స్ లాగా చూడొద్దు అంటున్నాం.‘ అని సీఎం వ్యాఖ్యానించారు.

## మహిళా ప్రయాణికులకు ఇక 'స్త్రీ రైడర్లు'

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 6:

స్విగ్గీ, జోమాటో వంటి ఫుడ్ డెలివరీ యాప్‌ల్లో ఆర్డర్ చేసిన ఆహారాన్ని మనకు తెచ్చే ఇచ్చేది.. ఓలా, ర్యాపిడో, ఉబెర్‌లో రైడ్ బుక్ చేస్తే మనల్ని గమ్యస్థానాలకు చేర్చేది పురుషులే.. ఇన్నాళ్లూ పురుషులకే పరిమితమైన ఈ గిగ్, డెలివరీ రంగాల్లో హైదరాబాద్‌లో ఇకపై మహిళలు కూడా కనిపించనున్నారు. అవును.. రవాణ, డెలివరీ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు రాష్ట్ర మహిళా భద్రతా విభాగం, రవాణా శాఖ సంయుక్తంగా ''స్త్రీ రైడ్'' అనే కార్యక్రమాన్ని చేపట్టాయి. మహిళలకు వాహనాలు నడపడం నేర్పించి వారికి స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ స్త్రీ రైడ్ ప్రాజెక్టును రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ శనివారం ప్రారంభించారు. డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 55 మంది మహిళలకు ఈ–బైక్, ఈ– ఆటోలను అందజేశారు. మహిళల ఉపాధి, సాధికారతకు ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతిస్తుందని డీజీపీ ఆనంద్ స్పష్టం చేశారు. మహిళా రైడర్లు ఇకపై స్విగ్గీ, జోమాటో లాంటి ఫుడ్ డెలివరి ప్లాట్‌ఫామ్స్‌లో పని చేస్తారని తెలిపారు. నాలుగు నెలల్లో వీరి సంఖ్యను మూడు రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. గిగ్ వర్కర్లు అంటే ఇన్నాళ్లూ పురుషులే ఉండేవారని ఇప్పుడు ఈ రంగంలోకి మహిళలు కూడా ప్రవేశించారని ఆనంద్ పేర్కొన్నారు. రవాణా, డెలివరీ రంగాల్లో మహిళలకు ఉపాధి కల్పించే క్రమంలో మహిళల నుంచి డ్రైవర్లుగా ఉండటానికి గతంలో దరఖాస్తులు ఆహ్వానించామన్నారు. అందులో ఎంపిక చేసిన 55 మందికి డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి లైసెన్సులు ఇప్పించామని వివరించారు. భవిష్యత్తులో తెలంగాణ అంతటా లాజిస్టిక్, కార్గో, డెలివరీ సర్వీసలలో మహిళా డ్రైవర్లుకు అవకాశం ఇస్తామని చెప్పారు. గతంలో హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్‌లో ఒక్క మహిళా ఎస్‌హెచ్ఓ కూడా ఉండేవారు కాదని, తాను హైదరాబాద్ సీపీగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మహిళా ఇన్ స్పెక్టర్లను పోలీసు స్టేషన్లకు ఎస్‌హెచ్ఓలుగా నియమించానని సీవీ ఆనంద్ వివరించారు. కార్యక్రమంలో మహిళా భద్రతా విభాగం డీజీ చారుసిన్హా. శాంతి భద్రతల విభాగం డీజీపీ మహేష్ భగవత్, ఎస్‌పీఎఫ్ డీజీపీ స్వాతి లక్రా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 2,3 రోజుల్లో రాష్ట్రానికి నైరుతి

(మొదటి పేజీ తరువాయి)

శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో తడిసి ముద్దయ్యారు. గంటన్నరపాటు కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. షేక్‌పేట లో 4.1 సెం.మీ వర్షం కురిసింది. జూబ్లీహి ల్స్, బంజారాహిల్స్, సోమాజిగూడ, ఖైరతా బాద్ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో రహదారు లు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులపై భారీగా నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. గచ్చిబౌలి జంక్షన్, మైండ్‌స్పేస్, హైటెక్ సిటీ, రాయ దుర్గం, కొండాపూర్ జంక్షన్, కొత్తగూడ చౌర స్తా ప్రాంతాల్లో వర్షం ప్రభావం ఎక్కువగా కని పించింది. ఐటీ కారిడార్ పరిధిలోని గచ్చిబౌలి ట్రిబుల్ ఐటీ జంక్షన్ వద్ద, రాయదుర్గం–ఖాజా గూడ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్లు, అండర్‌పసల నిర్మాణం పనులు, రోడ్ల విస్తరణ పనులతో రోడ్లన్నీ మట్టితో గుంతలు తేలి ఉండడంతో వర్షపు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. కాగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జోరుగా వర్షాలు పడుతున్నాయి. ప లు మండలాల్లో ఈదురుగాలులతో భారీ వర్షా లు కురిశాయి. వికారాబాద్ జిల్లా తాండూ రులో అత్యధికంగా 51 మి.మీ వర్షం కురిసిం ది. అలాగే రంగారెడ్డి జిల్లా మాడ్గుల్‌లో 44.3 మి.మీ, శేరిలింగంపల్లిలో 43.8 మి.మీ వర్షం పడింది. పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

### ఏపీకి రుతుపవనాల రాక

నైరుతి రుతుపవనాలు శనివారం ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాయి. ఏపీలో రాయలసీమలోని అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు జిల్లాలు, దక్షిణ కోస్తాలోని నెల్లూరు జిల్లాలో కొంతవరకు విస్తరించాయి. 2, 3 రోజుల్లో మరికొన్ని జిల్లాలకు విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## 208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్6:

జూన్ 21వ తేదీన జరగనున్న నీట్ పరీక్ష ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సవిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 208 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24 నగరాల్లో 72,956 మంది విద్యార్థులు నీట్‌కు హాజరు కానున్నారని చెప్పుకొచ్చారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, విద్యుత్, తాగునీరు, రవాణా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.

## వరి కొయ్యలను కాల్చే రైతులపై చర్యలు

- 8మంది రైతులకు 5 వేల చొప్పున జరిమానా

జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-జూన్6:

వరి కొయ్యలను కాల్చే రైతులపై ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. పంట పొలాలలో వరి కొయ్యలు కాల్చిన 8 మంది రైతులకు 5 వేల రూపాయల చొప్పున జరిమానా విధించింది. కథలాపూర్ మండలం రాజారామ్ తండాలో వరి కొయ్యలకు రైతులు నిప్పంటించారు. ఈ విషయం తెలుసుకున్న వ్యవసా య శాఖ అధికారులు గ్రామ పంచాయతీ సమక్షంలో రైతులకు జరిమానా విధించారు. గతంలో వరి కొయ్యలను కాల్చరాదని గ్రామ పంచాయతీలో గ్రామస్తులు తీర్మానం చేశారు. పంట అవశేషాలను కాల్చకుండా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి నేల సారాన్ని కాపాడాల ని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో వరి కొయ్యలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని రైతు లను హెచ్చరించారు. వరి కొయ్యలు కాల్చ డాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జీవో 27 జారీ చేసింది. ఈ జీవో ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన వారికి పర్యావరణ పరిహారం పేరిట భారీ జరిమానాలు విధిస్తారు.

## రూ.లక్ష కోట్ల భూ దోపిడీ!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్ 6:

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.లక్ష కోట్ల భూ దోపిడీకి తెరతీసిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ భూ దోపిడీని ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతానని చెప్పారు. శనివారమిక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు. ముఖ్యమంత్రి సోదరులు, మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు తెలంగాణ వనరులను బందిపోటు దొంగల్లా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణాలు పణంగా పెట్టి అయినా సరే ఈ భూ దోపిడీని అడ్డుకుంటానని చెప్పారు. కోడికుంట చెరువులో పవన్ కల్యాణ్ కొనుగోలు చేసిన 10 ఎకరాల శిఖం భూమిని వెంటనే తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రా విష కోరల నుంచి సాధించుకున్న తెలంగాణ కచ్చితంగా తమ జాగీరే అని అన్నారు. మూసీ నదీ గర్భంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ భవనాన్ని నిర్మిస్తున్న శ్రీ ఆదిత్య బిల్డర్స్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఆ సంస్థ ఏడెకరాలు కబ్జా చేసిందని, దీని వెనక ఓ ఎంపీ ఉన్నారని ఆరోపించారు. ఓ బడా కాంట్రాక్టర్‌కు చెందిన ఐకాం సంస్థ నాగారాం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబరు 59లో మేడి బావి, జాలుబావి చెరువుల వద్ద 5 ఎకరాలు కబ్జా చేసిందని చెప్పారు. దీనిపై మున్సిపాలిటీ తీర్మానం చేసినా ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. హైడ్రాకు బడాబాబుల సంస్థలపై చర్యలు తీసుకునే దమ్ముందా? అని సవాలు చేశారు.

### రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఇదే చివరి అవకాశమని, మరో 20 ఏళ్లపాటు ఆ పార్టీని బొంద పెట్టేలా రేవంత్ పాలన ఉందని కవిత విమర్శించారు. గతంలో అక్రమాలకు, అవినీతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కిటికీలు తెరిస్తే.. రేవంత్ ప్రభుత్వం ఏకంగా తలుపులు తెరిచిందని విమర్శించారు. నాడు, నేడు రాష్ట్రంలో నడుస్తున్నది కేటీఆర్ పాలనే అన్నారు. తెలంగాణ ఉనికిని కాపాడుకోవడానికి ప్రశ్నిస్తే.. దాన్ని ప్రాంతీయవాద ఉగ్రవాదం అని పవన్ అనడాన్ని కవిత తీవ్రంగా తప్పుపట్టారు. రాజ్యాంగబద్ధంగా ఎవరు ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని, దోపిడీకి గురైన తెలంగాణ గడ్డపై మళ్లీ ఆంధ్రా సమైక్యవాదుల రాజకీయం ఏంటని ప్రశ్నించారు.

## రూ.1,474 కోట్ల ప్రాజెక్టులకు నేడు సీఎం శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించనున్నారు. క్యూర్ పరిధిలో ఉన్న జీహెచ్‌ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీల పరిధిలో పౌర సేవలన్నీ ఒకే వేదికపై ఉండేందుకు యాప్‌ను రూపొందించారు. ప్రజలు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన చెల్లింపులు క్యూర్–1 యాప్ ద్వారా ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారంపై సులభంగా నిర్వహించుకునే అవకాశం కల్పించనున్నారు. అలాగే ఉప్పల్‌లో రూ.27.17 కోట్లతో 100 పడకల ఏరియా ఆస్పత్రికి కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఆయా కార్యక్రమాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, అజారుద్దీన్, పొన్నం ప్రభాకర్ పాల్గొనున్నారు.

### రేపు సీఎంసీ కార్యాలయ భవనానికి కూడా..

కొత్తగూడలోని ఇజ్జత్‌నగర్‌లో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) నూతన కార్యాలయ భవన నిర్మాణానికి సోమవారం సాయంత్రం 5 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. రూ.161 కోట్ల అంచనా వ్యయంతో ప్రధాన కార్యాలయ భవనాన్ని అత్యాధునిక శైలిలో నిర్మించేందుకు సీఎంసీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. సీఎంసీ భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలం మూడు ప్రధాన రోడ్లు కలిపే ప్రాంతంలో ఉంది. మాదాపూర్ నుంచి హైటెక్స్–హెచ్ఐసీసీ వెళ్లే మార్గంలో ఉన్న మొండికుంట దగ్గర సుమారు 4 ఎకరాల స్థలాన్ని సీఎంసీ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణం కోసం కేటాయించారు. ఈ 4 ఎకరాల్లో 1.5 ఎకరాల స్థలంలో ప్రధాన కార్యాలయ భవనాన్ని జీ ప్లస్ 8 అంతస్తుల నుంచి 12 అంతస్తుల వరకు నిర్మించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. మిగిలిన 2.5 ఎకరాల స్థలం మొండికుంట చెరువు బఫర్ జోన్‌లో ఉండడంతో దాంట్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా కేవలం ల్యాండ్ స్కేపింగ్ చేసి పచ్చదనం కోసం ఉపయోగించుకోనున్నారు. ఇటు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బాచుపల్లి ఫ్లైఓవర్ సోమవారం నుంచి అందుబాటులోకి రానుంది. మొత్తం రూ.141 కోట్ల వ్యయంతో 1.3 కిలోమీటర్ల మేర 4 నాలుగు లైన్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో బాచుపల్లి, బౌరంపేట, మల్లంపేట, మియాపూర్, గండిమైసమ్మ, ప్రగతినగర్ పరిసర ప్రాంతాల ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుండటంతో మియాపూర్–గండిమైసమ్మ మార్గంలో వెళ్లే వాహనదారులు ఇక బాచుపల్లి జంక్షన్‌లో ఆగే పరిస్థితే ఉండదు.

## సెమీకండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-జూన్6:

తెలంగాణలో సెవి కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మలేషియా కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేలా ముందుకు రావాలని సూచించారు. ప్రపంచ స్థాయి 'సెవి కండక్టర్ ఎకోసిస్టం' అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్‌ను చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సెవి కండక్టర్, ఏఐ, ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన'గా మార్చేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పెనాంగ్‌కు ఉన్న సెవి కండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ అనుభవం తెలంగాణకు ఉపయోగపడు తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ‘ మలేషియా మధ్య సాంకేతిక, పెట్టుబడి సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. మలేషియా ప్రతినిధి వైబీ జగదీప్ సింగ్ దియో తెలంగాణతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

## పశ్చిమాసియా ఘర్షణలు.. ఆర్థిక సలహా మండలితో ప్రధాని మోడీ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలు వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

# వేగవంతంగా ధాన్యం కొనుగోలు

**- ధర్మోజి గూడెం ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

**- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ధర్మోజీగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**

చౌటుప్పల్ జూన్ 7 వార్త వేదిక సూర్య



ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతున్నాయని.. చివరి గింజ వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ధర్మోజీగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మాలు అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజీగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగంగా కొనుగోలు సాగుతున్నాయన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు పూర్తవుతాయన్నారు. ధాన్యం నిల్వలకు వీలుగా ధర్మోజిగూడెం పరిధిలోనే ఒక గోదామును ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, వీరమళ్ళ సత్తయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, గ్రామ ఉప సర్పంచ్ పక్కీరు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, జీడిమడ్ల శోభ కొండల్, గునుగంటి వెంకటేశం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చి రెడ్డి, ఊదరి లింగయ్య, ఊదరి పెంటయ్య, కొంతం కృష్ణారెడ్డి, పగిళ్ళ లింగారెడ్డి, ఏనుగు ఇస్తారీ రెడ్డి, ఏనుగు లింగారెడ్డి, ఊదరి ఎల్లయ్య, జక్కలి యాదయ్య, జక్కలి మల్లయ్య, చేన్నోజు విజయ చారి, ఊదరి స్వామి, డాకోజీ సతీష్, ఊదరి కృష్ణమూర్తి, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బృందావన్ కాలనీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటన..

**ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**

రాజేంద్రనగర్, జూన్ 06 ( వార్త వేదిక సూర్య ) :



మైలార్దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాల పరిస్థితిపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా ఆరా తీశారు. స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్న ఆయన, సంబంధిత అధికారులకు అక్కడికక్కడే తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల అభివృద్ధిపై తక్షణమే దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రాధాన్యత అని పేర్కొంటూ, డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతుల్లో ఎలాంటి లోపాలు ఉండకూడ దన్నారు. ఈ పర్యటనలో అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, ఈఈ, జలమండలి అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు,మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, బస శ్రీనివాస్, సరికొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు ప్రజలు పథకాలు స్వదినియోగం చేసుకోవాలి





**మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్**

చౌటుప్పల్ జూన్ 7 వార్త వేదిక సూర్య

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు స్వదినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 9 10 11 19 వార్డులలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి వచ్చాయని వెంటనే వాటిని పరిష్కరిస్తామనీ ఆమె తెలిపారు వార్డులలో ఉన్న సమస్యలను మున్సిపల్ చైర్మన్ దృష్టికి వార్డు ప్రజలు తెలియజేశారు. అనంతరం పదో వార్డులో ఉన్న కమిటీ హాలుకు నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ కు కౌన్సిలర్ దీప రమ్య వార్డు ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ వార్డు కౌన్సిలర్ దీప రమ్య రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, కో ఆప్షన్ సభ్యులు సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, వివిధ శాఖల అధికారులు మరియు తొమ్మిదవ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్, సుర్కంటి బాలకృష్ణారెడ్డి,10 వార్డు అధ్యక్షులు పోలోజు శ్రీనివాస చారి, చింతల మహేందర్, పూసుకోరి మహేష్, ఎస్కే ఖదీర్ మలిగే బాలరాజు, కందగట్ల ఆనంద్, చింతల పరమేష్, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సీసీటీవీ ఫుటేజ్‌తో చోరీల మిస్టరీ ఛేదించిన అత్తాపూర్ పోలీసులు

**- వరుస దొంగతనాల నిందితుడు అరెస్ట్**

రాజేంద్రనగర్, జూన్ 06 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్--అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజులుగా ఇళ్లల్లో చొరబడి వరుస చోరీలకు పాల్పడుతున్న యువకుడిని అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, ఇటీవల ప్రాంతంలో నమోదైన పలు చోరీ కేసుల నేపథ్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించిన పోలీసులు నిందితుడి కదలికలను గుర్తించి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో అత్తాపూర్ తేజస్వి నగర్‌లోని ఓ ఇంట్లో నిద్రిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గత వారం రోజులుగా నమోదైన పలు చోరీ కేసులతో నిందితుడికి సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వేగంగా స్పందించి నిందితుడిని అరెస్ట్ చేసిన అత్తాపూర్ పోలీసుల పనితీరును స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నేరాల నియంత్రణలో పోలీసులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టి, యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి



**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం**

చండూరు జూన్ 6 వార్తా వేదిక సూర్య

నకిలీ విత్తనాలను అరికట్టి, యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. శనివారం చండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వానకాలం వ్యవసాయ సీజన్ పనులు ప్రారంభమై వర్షం కోసం రైతులు ఎదురుచూస్తున్నారని, విత్తనాలు వేసే సమయం అసనమైంది మార్కెట్లో నకిలీ విత్తనాలు విచ్చేసి ఉంటాయని, వాటిపై ప్రభుత్వం నిఘా పెట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అధికార యంత్రాంగం వెంటనే ఫర్టిలైజర్స్, సీడ్స్ షాపులను తనిఖీ చేసి నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం యాసంగి సీజన్లో యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చదువురాని వారు యూరియా కోసం చేతులతో ఫోన్లు పట్టుకొని షాపుల వద్ద గంటల తరబడి నిలబడి అవస్థలు పడుతూ యూరియా తీసుకోవడం జరిగిందన్నారు. అటువంటి పరిస్థితి మళ్ళీ ఈ రాష్ట్రంలో లేకుండా ఉండాలంటే తక్షణమే యూరియా యాప్ ను రద్దు చేయాలన్నారు.

కావలసిన యూరియా, డీఏపీ కాంప్లెక్స్ ఎరువులు సరిపడా బస్తాలు ప్రణాళిక బద్ధంగా అన్ని షాపులలో నిలువ ఉంచాలని, అప్పుడు మాత్రమే రైతులకు సులువుగా ఫర్టిలైజర్స్ తీసుకునే సౌలభ్యం ఉంటుందన్నారు. లేనిపక్షంలో రైతులందరికీ సమీకరించి పోరాటాలకు సన్నద మవుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జెర్రిపోతుల ధనంజయ, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులు, ల్యాబ్‌ల దోపిడీపై చర్యలు తీసుకోండి

**- డి హెచ్ ఎం ఒ కు వినతిపత్రం సమర్పించిన**

**కామన్ ప్లాట్‌ఫామ్ ఎన్ జి ఒ ప్రతినిధి క్రాంతీ వర్మ**

**- మూడు భాషల్లో రేటు చార్టులు ప్రదర్శించేలా చూడాలని డిమాండ్**

రాజేంద్రనగర్, జూన్ 06 ( వార్త వేదిక సూర్య ) :



రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు సేవల పేరుతో సామాన్య ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని కామన్ ప్లాట్‌ఫామ్ ఎన్‌జీఓ ప్రతినిధి క్రాంతీ వర్మ ఆరోపిం చారు. ఈ మేరకు ప్రైవేట్ వైద్య సంస్థల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌ఓ)కి ఆయన శనివారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా క్రాంతీ వర్మ మాట్లాడుతూ.. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం--2010 నిబంధనల ప్రకారం ప్రతి ప్రైవేట్ ఆస్పత్రి, ల్యాబ్ తమ సేవల రుసుములను రోగులకు స్పష్టంగా కనిపించేలా బోర్డులపై ప్రదర్శించాల్సి ఉందన్నారు. అయితే జిల్లాలోని చాలా సంస్థలు ఈ నిబంధనలను తుంగలో తొక్కుతున్నాయని మండిపడ్డారు. తక్షణమే స్పందించి అన్ని ప్రైవేట్ వైద్య సంస్థల్లో రేటు చార్టులను తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్న చిన్న రుగ్మతలకు కూడా అనవసర వైద్య పరీక్షలు సూచిస్తూ, వాటికి భారీగా వసూలు చేస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. బిల్లింగ్‌లో ఎలాంటి పారదర్శకత లేకపోవడమే కాకుండా, అత్యవసర (ఎమర్జెన్సీ) పరిస్థితుల్లో రోగుల కుటుంబ సభ్యులను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దోపిడీ సంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి.ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టడంతో పాటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉ న్న ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.

# చౌటుప్పల్ లో ఆర్టిసి బస్ డిపోను ఏర్పాటు చేయాలి

**ఎండి పాషా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు**

చౌటుప్పల్ జూన్ 7 వార్త వేదిక సూర్య



చౌటుప్పల్ పట్టణం మరియు చుట్టుపక్క మండల ప్రాంతాల ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మూడు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లో చౌటుప్పల్ బస్ డిపో ఏర్పాటు కోసం స్థలం కేటాయించడం జరిగిందని. కానీ నామమాత్రంగా బస్టాండ్ ను నిర్మించి సంవత్సరాలు గడుస్తున్న బస్ డిపో గా మాత్రం నిర్మాణం చేయకుండా ప్రభుత్వం లీజుల పేరుమీద, పెట్రోల్ బంక్ పేరు మీద, కోట్ల విలువైనటువంటి స్థలం కబ్జాకు గురవుతుందని అన్నారు. చౌటుప్పల్ లో బస్సు డిపో లేకపోవడం వల్ల ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. బస్ డిపో ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు, కొత్త బస్సుల నిర్వహణ, తనకు సర్వీసుల ఏర్పాటు, నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాల కల్పనకు కూడా దోహదపడుతాయని అన్నారు. ప్రతిరోజు ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో చౌటుప్పల్ నుండి వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తున్నందున ప్రజల అవసరాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆర్టీసీ యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకొని చౌటుప్పల్లో బస్ డిపో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ , కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ నాయకులు ఆదిమూలం నందీశ్వర్, తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బోయ యాదయ్య, పాల్గొనడం జరిగింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక: 18
Follow:

# ముష్కిన్ చెరువును రక్షించిన హైడ్రా..

## కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు స్థానికుల అభినందనలు





**రాజేంద్రనగర్, జూన్ 06 ( వార్త వేదిక సూర్య ) :**
రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగ్ గ్రామంలోని ముష్కిన్ చెరువును ఆక్రమణల నుంచి రక్షించిన హైడ్రా అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయానికి వెళ్లిన స్థానికులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ను కలిసి అభినందనలు తెలియజేశారు.స్థానికుల వివరాల ప్రకారం, 52.20 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ముష్కిన్ చెరువులో సుమారు 35.10 ఎకరాలు ఆక్రమణలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో గుడిసెలు ఏర్పాటు చేసి భూములను కబ్జా చేయాలనే ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుందని వారు పేర్కొన్నారు. చుట్టూ ఎత్తైన అపార్ట్‌మెంట్లు ఉండగా మధ్యలో ఉన్న ఏకైక చెరువు కబ్జాల పాలవుతుందనే ఆందోళన తమలో నెలకొన్నదని, హైడ్రా జోక్యంతో చెరువు రక్షించబడటంతో ఊరట లభించిందని స్థానికులు తెలిపారు. చెరువును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని హైడ్రా అధికారులను కోరారు. భవిష్యత్ తరాలకు చెరువులను సంరక్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం హైడ్రా వంటి వ్యవస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. చెరువుల ఆక్రమణలను తొలగించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సాహసోపేతమైందని కొనియాడారు.ముష్కిన్ చెరువును కాపాడేందుకు తాము ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామని, సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలు చేపట్టామని, ఆ పోరాటానికి హైడ్రా చర్యల ద్వారా ఫలితం దక్కిందని నార్సింగ్ ప్రాంత నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం హైడ్రా అధికారుల సమర్థ పనితీరుకు నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు.



## బౌద్ధనగర్ డివిసిన్లో మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ పర్యటన

**సికింద్రాబాద్, జూన్ 06(వార్త వేదిక సూర్య)**
బౌద్ధనగర్ డివిజన్ ఆర్ట్స్ కళాశాల దగ్గర పరిశుద్ధ అసిస్టెంట్ ఇంజనీర్ వినయ్ కుమార్ తో పలు పారిశుద్ధ అంశాలపై మరియు స్వచ్ఛ ఆటోలు సమయానికి రావడం లేదు అని చర్చించడం జరిగింది. ఈ సమస్యని వెంటనే పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఎ ఈ వినయ్ కుమార్, స్వచ్ ఆటో ఇంచార్జి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశిక్షణ శిబిరం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, జూన్ 06(వార్త వేదిక సూర్య)**



పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో 2026 భాగంగా శనివారం సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఆధ్వర్యంలో యాదాద్రిలో ప్రశిక్షణ శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, తదితరులున్నారు

## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్



**దేవరకొండ జూన్ 6 ( వార్త వేదిక సూర్య ):-**
దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామంలో శంకర నేత్రాలయ వారి సౌజన్యంతో, ఎంవీర్ ఫౌండేషన్ మునుకుంట్ల వెంకట్ రెడ్డి, మునుకుంట్ల విద్యావతి మరియు ఎన్.ఆర్.ఐ మునుకుంట్ల తిరుమల్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ను ప్రజలు పెద్ద ఎత్తున ఈ యొక్క శిబిరన్ని ఉపయోగించుకుంటున్నారని, చుట్టూ ప్రక్కల గ్రామాల, తండాలా ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఇలాంటి గొప్ప అవకాశం కల్పించిన ఎంవీర్ ఫౌండేషన్ మునుకుంట్ల వెంకట్ రెడ్డి, మునుకుంట్ల విద్యావతి మరియు ఎన్నారై మునుకుంట్ల తిరుమల్ రెడ్డి గార్లకు ప్రజల తరుపున ధన్యవాదములు తెపిపారు. అనంతరం వారు శాస్రచికిత్స చేసిన వారికీ కాళ్ళ అద్దాలు మరియు వారికీ ఆరోగ్యాపారమైన సూచనలు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అదేవిదంగా ఆదునాతన పరికరాలు తీసుకోచ్చి గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న శంకర నెత్రాలయ సంస్థ కు వారికీ అన్నివిధాలా అండగా ఉన్నా ఎన్.ఆర్.ఐ తీర్మల్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియపారు .ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక నాయకులు, సిబ్బంది, మరియు ప్రజలు పాల్గొన్నారు

## వాల్మీకి నగర్‌లో నీటి సమస్య పరిష్కారానికి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ చొరవ



**కూకట్ పల్లి, జూన్ 06 (వార్త వేదిక సూర్య) :**
కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా మంచినీరు, తాగునీటి సరఫరా సరిగా లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పండాల సతీష్ గౌడ్ శుక్రవారం వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులతో కలిసి కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయనకు వివరించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ జలమండలి మేనేజర్ హిమజతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. వాల్మీకి నగర్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన జలమండలి మేనేజర్ హిమజ, మధ్యలో ఉన్న జంక్షన్‌లో సాంకేతిక లోపాలను సరిచేసి కాలనీలోని అన్ని గృహాలకు సమానంగా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నీటి సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌కు, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన జలమండలి అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు అశోక్, రాము గౌడ్‌తో పాటు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# బండి రమేష్ పాదయాత్ర



**కూకట్ పల్లి, జూన్ 06 (వార్త వేదిక సూర్య) :**
కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలాజీ నగర్ డివిజన్ పరిధిలో కాలనీవాసులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ విస్తృత పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్ కాలనీవాసులు బండి రమేష్ కి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేస్తూ ఘన స్వాగతం పలికారు. పాదయాత్రలో భాగంగా ప్రతి గల్లీ, ప్రతి వీధిని సందర్శించిన బండి రమేష్ కి కాలనీవాసులు, పెద్దలు, అసోసియేషన్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున తమ సమస్యలను వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన బండి రమేష్ ప్రతి గల్లీలో ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, “గత పదేళ్లుగా గత ప్రభుత్వం అభివృద్ధి పేరుతో భారీగా ఖర్చు చేశామని చెప్పుకుంటోంది. అయితే ఇంకా కాలనీల్లో ఇన్ని సమస్యలు ఉండటానికి కారణమేంటి?” అని ప్రశ్నించారు. కాలనీలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల దుస్థితిపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రస్తుతం అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును 60 అడుగులకు విస్తరించడం, అలాగే మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కూడా ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై బండి రమేష్ మాట్లాడుతూ, సమస్యలను సమగ్రంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి ప్రజలందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలోని డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని, రోడ్ల అభివృద్ధికి అవసరమైన పనులను త్వరలో ప్రారంభించేలా కృషి చేస్తామని తెలిపారు. అపోలో ఫార్మసీ ఎదురుగా ఉన్న రోడ్డును ప్రభుత్వం ఇప్పటికే 40 అడుగుల రహదారిగా మంజూరు చేసిందని, ఇందుకు సుమారు రూ.1 కోటి నిధులను కూడా కేటాయించినట్లు తెలిపారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సంబంధిత అధికారులతో చర్చించి అందరికీ అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అవసరమైతే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. చిన్నచిన్న సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.“నేను మళ్లీ పాదయాత్రకు వచ్చే సమయానికి బాలాజీ నగర్‌లో ఒక్క సమస్య కూడా మిగలకుండా చూడాలి” అని అధికారులకు, ప్రజలకు సూచించారు. ఈ పాదయాత్రలో కాలనీవాసులు, పెద్దలు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాదయాత్ర విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ బండి రమేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## ప్రకృతి మన జీవితంలో భాగం - దానిని కాపాడుకుందాం

### అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్

**కుత్బుల్లాపూర్, జూన్ 06 (వార్త వేదిక సూర్య):**




పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, అకాల వర్షాలు, తీవ్రమైన వేడిగాలులు ప్రకృతి విధ్వంసానికి సంకేతాలని అరబిందో, అపిటోరియా ఫార్మా అరబిందో, అపిటోరియా ఫార్మా అసోసియేట్ వైస్ ప్రసిడెంట్ శ్రీధర్ సూరత్ అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అపిటోరియా ఫార్మా వ యూనిట్ 2 లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఆయన మొక్కలు నాటి నీరు పోశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగానే కాకుండా సమయం కుదిరినప్పుడల్లా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమన్నారు. మొక్కలు మనకు ఆహారం, గాలి, నీరు మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. మొక్కలు మనకెంతో మేలు చేస్తాయన్నారు. మనం తినే ఆహారం, పీల్చే గాలి, మన ఆరోగ్యం, ఆనందం ,శ్రేయస్సు కోసం ప్రకృతిపై ఆధారపడి ఉంటామన్నారు. ప్రకృతి మన జీవనానికి ఎంతో అవసరం. మొక్కలు జంతువులు , ఇతర జీవులు పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగాలు. వాటిని రక్షించడం ద్వారా మనం పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను కాపాడుకోవచ్చు అన్నారు. పర్యావరణం మనిషి మనుగడకు ఎంతో అవసరం. మనం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. కానీ మనం చేతులారా వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నామని నీరు, భూమి, గాలి అన్నీ కాలుష్యంగా మారి అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు. ఈ కాలుష్య సమస్యల నుండి వాతావరణాన్ని కాపాడడం తన బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ హెచ్ ఎస్ సినీయర్ వైస్ ప్రసిడెంట్ తపస్ సహా,ఈ హెచ్ ఎస్జనరల్ మేనేజర్ అమర్ కూడాలే, అపిటోరియా ఫార్మా యూనిట్ 2 జనరల్ మేనేజర్ వేల్పుల విజయ్ కుమార్,డిప్యూటీ జనరల్ మేనేజర్ అన్ను లక్ష్మినారాయణ, మైంటెనెన్స్ డి జి ఎమ్ ఆకెళ్ళ రవికుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మాడాలి రామారావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ కనక దుర్గా ఆలయానీ దర్శించుకావాల్సిందిగా బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌ని ఆహ్వానిచ్చిన ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు

దేవరకొండ జూన్ 6 (వార్త వేదిక సూర్య ):-

చింతపల్లి మండలం కేంద్రాల్లో నూతనంగా నిర్మించిన ఆలయంలో నిర్మాణ దశలో ఉన్న శ్రీ శ్రీ కనక దుర్గా ఆలయానీ దర్శించుకావాల్సిందిగా తమ నివాసం దేవరకొండలో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు

అనంతరం వారిని కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో నాయకులు చింతపల్లి మాజీ సర్పంచ్ నట్వ గిరి , కమిటీ చైర్మన్ కొరకొండ నారాయణ గుప్తా, కార్యదర్శి ఉరుకొండ యాదయ్య, ఉప అధ్యక్షుడు వలసాని సత్యనారయణ, పాల్గొన్నారు

## కోట్ల జతిన్ కుమార్ మృతి చాలా బాధాకరం

### మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ , రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ జూన్ 6 ( వార్తా వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోట్ల జగదీశ్ గారి కుమారుడు కోట్ల జతిన్ కుమార్ నిన్న గుండెపోటు కారణంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ మృత దేహానీకి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట సినియర్ నాయకులు కేసాని లింగారెడ్డి, గాజుల రాజేష్ , రమావత్ రమేష్, వెంకటేష్ , తోట పల్లి శ్రీను, బోడ శ్రీను , నేనావత్ నాగార్జున ,దేవావత్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## ఎనోక్ బెనర్జి మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ జూన్ 6 (వార్త వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణం 11వ వార్డుకు చెందిన ఎనోక్ బెనర్జీ గారి మృతి బాధాకరమని, వారి యొక్క కృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎస్ కె నవీద్, మాజీ కౌన్సిలర్ బత్తుల అమర్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, ఎస్ డి డానియల్, వైస్ కర్ణాకర్, ఐడి ప్రసన్న కుమార్, నా ఉమా మహేష్, గోగికార్ సురేష్, మొయిన్ పాషా, వస్కుల కృష్ణయ్య, అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# “పిల్లలే మన భవిష్యత్తు..వారికి సమయం ఇవ్వండి, వారి ఆలోచనలను వినండి, ప్రోత్సహించండి”





### టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్ ఘనంగా 'బాల పంచాయతీ' కార్యక్రమం.. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాల పెంపుదలే లక్ష్యం..

నల్లగొండ బ్యూరో, జూన్ 6 (వార్తా వేదిక సూర్య )

నల్లగొండ జిల్లా కనగల్ మండలం చెర్లగౌరారం గ్రామంలో జిల్లా పోలీస్ శాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆదేశానుసారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏ.హెచ్.టి.యు) బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాల పంచాయతీ' కార్యక్రమం ఘనంగా జరిగింది. పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, విమర్శనాత్మక ఆలోచన, సామాజిక బాధ్యత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీజీపీఏ డైరెక్టర్ అభిలాషా బిష్త్ , జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామస్థాయి నుంచి పిల్లలకు ప్రజాస్వామ్య అవగాహన కల్పించడం, వారి అభిప్రాయాలను వినడం, గ్రామాభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు గ్రామంలో ఉన్న పలు సమస్యలపై తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరిచారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, బాలల భద్రత, విద్యా ప్రమాణాలు, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై బాలలు చర్చించారు. బాలలతో నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్లు, అవగాహన కార్యక్రమాలు, ప్రశ్నోత్తర సమావేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అభిలాషా బిష్త్ మాట్లాడుతూ.. పిల్లల హక్కులు, వారి భవిష్యత్ నిర్మాణం సమాజానికి అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కుటుంబం నుంచే ప్రారంభమవుతుందని, ప్రతి తల్లి తండ్రి పిల్లలకు సమయం కేటాయిస్తూ వారి ఆలోచనలను ప్రోత్సహించాలని సూచించారు.




పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారికి సరైన దిశలో మార్గనిర్దేశం చేస్తే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదుగుతారని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో మార్పు తీసుకురావాలని సూచించారు. అలాగే చిన్నారులు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని, సమాజంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. “పిల్లలే మన భవిష్యత్తు. వారికి సమయం ఇవ్వండి, వారి ఆలోచనలను వినండి, ప్రోత్సహించండి” అని ఆమె పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుంచే పిల్లలకు నాయకత్వ అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలమన్నారు. విద్యతో పాటు పిల్లల్లో సామాజిక అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని తెలిపారు. బాలలు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. బాలల భద్రత, విద్య, మానసిక అభివృద్ధి కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రతి గ్రామం లో బాలల సమస్యలు, రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగిస్థాన్ ఎన్జీఓ, ఆశ్రిత ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొని బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, సురక్షిత బాల్యం, మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో బాలల సాధికారత, సంక్షేమం కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏంపిడిఓ వేద రక్షిత, సీఐలు ఆది రెడ్డి, రాము, కరుణాకర్,ఎస్. ఐ అంజలి, రాజీవ్ రెడ్డి, డీడబ్ల్యూఓ కృష్ణవేణి, డీఈఓ సుశీందర్ రావు, సీడబ్ల్యూసీ చైర్మన్ కృష్ణయ్య, చెర్లగౌరారం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, యువత, మహిళా సంఘాల ప్రతినిధులు 300 మందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొర్ర లక్య నాయక్ మృతి పట్ల సంతాపం ప్రకటించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

దేవరకొండ జూన్ 6 (వార్త వేదిక సూర్య):

కొండమల్లెపల్లి మండల పరిధిలోని కొర్రని తండా గ్రామానికి చెందిన కొర్ర లక్య నాయక్ మరణం అత్యంత బాధాకరం. వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కొర్రని తండా సర్పంచ్ కొర్ర లక్ష్మణ్ నాయక్, ఉపసర్పంచ్ కొర్ర నాగరాజ్ నాయక్, మాజీ సర్పంచ్ కొర్ర రామునాయక్, లచ్చిరాం నాయక్, లల్సింగ్, లక్కియా, లోకీయ (టీచర్), శ్రీకాంత్,తెరాస గ్రామ అధ్యక్షులు కొర్ర భీమ నాయక్, లక్కు, రమేష్, శ్రీను తదితరులు పాల్గొని, కొర్ర లక్య నాయక్ గారికి ఘనంగా నివాళులు అర్పించారు. కొర్ర లక్య నాయక్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి ప్రార్థించారు.





## కోట్ల జతిన్ మృతి అత్యంత బాధాకరం

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ జూన్ 6 ( వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ల జగదీశ్ గారి కుమారుడు కోట్ల జతిన్ (13) గుండెపోటుతో శుక్రవారం సాయంత్రం మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వచ్చి చిన్నారి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నారు చతిన్ గారి మృతి అత్యంత బాధాకరణమని వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి గారు, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్ మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు గారు మరియు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## జైపాల్ నాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ జూన్ 6 (వార్త వేదిక సూర్య):-

చింతపల్లి మండల పరిధిలోని బోటిమిది తండా కు చెందిన బీల్యా నాయక్ ప్రియ శిష్యుడు జైపాల్ నాయక్ జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ గారు.అనంతరం నిండు నూరేళ్లు సంతోషంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా మెలగాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కిషన్ నాయక్,వార్డు సభ్యులు బాస్కర్ నాయక్,సుమన్, గోవిందర్,శివ,వంశి శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూన్ 6 (వార్తా వేదిక సూర్య):-



పీఏ పల్లి మండలం మాదారుగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుడుగుంట్ల శ్రీను- రజిత దంపతుల కుమార్తె-కుమారుడు హరిణి - శశాంత్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం కొనమెకలవారిగూడెం వైష్ణవి పంక్షన్ లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ లాల్ సింగ్‌ని పరామర్శించిన జాలే నరసింహారెడ్డి



దేవరకొండ జూన్ 6 ( వార్త వేదిక సూర్య ):-

చందంపేట మండలంలోని బుడ్డోనితండ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ లాల్ సింగ్ అనారోగ్య సమస్యల కారణంగా ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహానికి చేరుకుని లాల్ సింగ్ గారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని

తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలేనరసింహా రెడ్డి ఆయన వెంటా బందెల తిరుపతయ్య, మరియు తదితరులు ఉన్నారు

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక: 18
Follow:

# కోట్ల జతిన్ మృతి బాధాకరం

## బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడిత్య రమేష్

దేవరకొండ జూన్ 6 ( వార్తా వేదిక సూర్య ):-

కొండ మల్లేపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల జగదీశ్ కుమారుడు కోట్ల జతిన్ నిన్న హఠాత్తుగా గుండె పోటు తో మరణించారు వారి కుటుంబను సభ్యులను బీ ఆ ర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్య రమేష్ పరామర్శించారు. ఆయన వెంట పెద్దిశెట్టి సత్యనారయణ, నరేందర్, వార్డు సభ్యులు శంకర్, కోటేష్, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సి, ఎస్టీ ఉద్యోగులు, విద్యార్థుల దీర్ఘకాలిక సమస్యలు, సంక్షేమ అంశాల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతి

నల్లగొండ బ్యూరో, జూన్ 6 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఎస్సి, ఎస్టీ ఉద్యోగులు విద్యార్థుల దీర్ఘకాలిక సమస్యలు, సంక్షేమ అంశాల పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులు మరియు ఇతర ఖాళీలను తక్షణమే గుర్తించి, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం వేగంగా భర్తీ చేయాలని. అర్హులైన ఉద్యోగుల రెగ్యులరైజేషన్ అంశాలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. విద్యాసంస్థల హాస్టళ్ల నిర్వహణను సంబంధిత ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ శాఖలకు అప్పగించడం ద్వారా మెరుగైన పర్యవేక్షణ, సౌకర్యాల నిర్వహణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో లైసన్ ఆఫీసర్లను నియమించడం ద్వారా ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని సూచించారు. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లకు డా. బి.ఆర్. అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, కొమరం భీమ్ వంటి మహనీయుల పేర్లు పెట్టాలని, తద్వారా విద్యార్థుల్లో ప్రేరణ, సామాజిక విలువలు పెంపొందుతాయని అన్నారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాల ద్వారా త్వరితగతిన భర్తీ చేయాలని, పెండింగ్ పదోన్నతి కేసులను సమయపాలనతో పరిష్కరించాలని కోరారు.

ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 (డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి) రోజున సత్కరించి ప్రోత్సహించాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసారు. పదోన్నతులు నిరాకరణ, బదిలీలు, మరియు ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, అలాగే ఆరోగ్య, కుటుంబ కారణాలపై బదిలీ కోరుతున్న రిటైర్ అవుతున్న ఉద్యోగులను మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు. ఈ అన్ని అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఎస్సీ , ఎస్టీ ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్

రాష్ట్ర కమిటీ, మధుసూదన్ రావు అధ్యక్షులు, మీసాల సైదులు, జనరల్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ రమేష్ కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

# ఈ నెల 8 న బంద్ : ఆటో యూనియన్

నల్లగొండ బ్యూరో, జూన్ 6 (వార్తా వేదిక సూర్య )





నల్లగొండ పట్టణం లో క్లాక్ టవర్ సెంటర్ వద్ద ఆటో జేఏసీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 8 న జరగనున్న బందు పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పట్టణ ప్రజలు ఇది గమనించి మాకు సహకరించగలరని కోరారు. ఓలా, రాపిడో యాప్ లు, డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెరిగినందు వలన సర్వీస్ చార్జి 30 రూపాయలుగా నిర్ణయించడం జరిగినదని తెలిపారు. నల్గొండ పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నల్గొండ పట్టణ ఆటో యూనియన్ జేఏసీ నాయకులు రైల్వే స్టేషన్ అధ్యక్షులు యాదయ్య, రాము బస్టాండ్ అధ్యక్షులు దశరథ, సల్మాన్, వీటి కాల్ వెంకటేశ్వర్లు, డి వి కే రోడ్డు యాదయ్య, యాదయ్య క్లాక్ టవర్ సెంటర్ ఈదుల వెంకన్న, చోటు, బైరు సత్తయ్య, కలగొని యాదగిరి, పానగల్ నాయకులు రోశయ్య, మహేష్, చౌరస్తా అడ్డా అధ్యక్షులు బాబా, మతి, కాజా సయ్యద్ నబీ పాల్గొన్నారు.

# ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ వంగరి సత్తయ్య




## సంతాప సభలో చెరుపల్లి, జూలకంటి

నల్లగొండ బ్యూరో, జూన్ 6 (వార్తా వేదిక సూర్య )

చర్లపల్లి మాజీ సర్పంచ్ మాజీ వైస్ ఎంపీపీ, సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ వంగరి సత్తయ్య స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శమని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం నల్గొండ పట్టణంలోని ఎన్ఆర్ఎస్ గార్డెన్ లో కామ్రేడ్ వంగరి సత్తయ్య సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో నిజాయితీగా కడవరకు కమ్యూనిస్టుగా జీవించిన వ్యక్తి కామ్రేడ్ సత్తయ్య అని కొనియాడారు. నేడు అవకాశవాద రాజకీయాలలో పూటకో పార్టీ మారుతున్న ఈ పరిస్థితుల్లో పట్టిన ఎర్రజెండాను వీడకుండా తన మరణాంతరం వరకు ఎర్ర సూర్యుడు గానే వెలుగుతూ పేదలకు వెలుగులు నింపిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. సర్పంచిగా, ఎంపీటీసీగా గ్రామ అభివృద్ధి కోసం ఎంతో సేవ చేశారని అన్నారు. గ్రామ అవసరాల కోసం గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణం చేయించడం జరిగిందని, గ్రామంలో భూమిలేని పేదలకు ఇంటి స్థలం ఇప్పించి. ఇల్లు నిర్మాణం చేయించడం లో ప్రముఖ పాత్ర వారిదే అని కొనియాడారు. వారు కోరుకున్న దోపిడీ లేని సమ సమాజం నిర్మాణం కోసం వారు చూపిన మార్గంలో ప్రజలంతా నడవాలని పిలుపునిచ్చారు. వారి సతీమణి పార్వతమ్మ కమ్యూనిస్టు కార్యకర్తలు ఎంతమంది ఇంటికి వచ్చిన లేదనకుండా అన్నం వండి పెట్టే వారిని. వారి కుమారుడు వంగరి రమేష్ తండ్రి ఆశయ బాటలో నడవాలని వారు సూచించారు. సభ ప్రారంభానికి ముందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు అర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్,15 వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డి రమేష్, ఎల్ పి టి మార్కెట్





చైర్మన్ జిల్లా బిక్షం, చండూరు మాజీ జడ్పీటిసి నామిని గోపాల్, చర్లపల్లి సిపిఎం శాఖ కార్యదర్శి పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాపోలు జయలక్ష్మి రవీందర్, పిట్టంపల్లి మాజీ సర్పంచ్ ఎన్న నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, చర్లపల్లి శాఖ సభ్యులు రాపోలు చంద్రయ్య కాసర్ల గౌతంరెడ్డి, గౌరీదేవి మధుసూదన్, ఎండి సలీం, గంజి రాజేష్ ,వంగరి సత్తయ్య గారి కుమారుడు వంగరి రమేష్ -జయలక్ష్మి సతీమణి పార్వతమ్మ, కుమార్తెలు గంజి భాగ్యవతి-గోపాల్, తాటి పద్మావతి సిరందాస్ ధనలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు గుండాల నరేష్, అద్దంకి నరసింహ, కన్నేకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

## పాల్గొన్న చైర్మెన్ పున్న శైలజ వెంకటేష్ 11 వా వార్డు కౌన్సిలర్ ఎస్.కె నవీద్, మున్సిపల్ కమిషనర్ ఎం రామదుర్గ రెడ్డి

దేవరకొండ జూన్ 6 (వార్తా వేదిక సూర్య ):-



తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమంలో భాగంగా దేవరకొండ మున్సిపాలిటీ 11వ వార్డులో వార్డు సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్ 11వ వార్డు కౌన్సిలర్ ఎస్.కే. నవీద్ పాల్గొని వార్డు అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా పట్టణ పరిశుభ్రత, డ్రైనేజీ శుభ్రపరచడం, ఎస్ డబ్ల్యూ ఎం - 2026 నిబంధనల అమలు, ప్లాస్టిక్ నిషేధం, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు ( ఆర్ డబ్ల్యు హెచ్ ఎస్ ), త్రాగునీటి సదుపాయాలు, గుంతల పూడ్చివేత, మొక్కలు నాటడం మరియు సంరక్షణ, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై అవగాహన కల్పించి ప్రజల సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ దస్తగిర్, మున్సిపల్ కమిషనర్ ఎం. రామదుర్గ రెడ్డి,సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ , టీపీఓ వర్షిత వార్డు ఆఫీసర్ నజీర్, ఆర్‌పీ హేమలత, అంగన్వాడీ టీచర్ పద్మా తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వార్డు నాయకులు మొహమ్మద్ సాదిక్, కామోజీ మురళి, శ్రీను, బాలయ్య, మొహమ్మద్ ఇలియాజ్, మొహమ్మద్ గౌస్, వెంకటేష్, రమణ, నర్సమ్మ, నజియా బేగం మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే వార్డు అభివృద్ధి సాధ్యం. ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. అని వారు అన్నారు

# నల్గొండ పట్టణంలో భారీ వాహనాలపై ఆంక్షలు

## - ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి:ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య ..

నల్గొండ టౌన్ జూన్ 6 వార్త వేదిక సూర్య



నల్లగొండ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ,పాఠశాలల ప్రారంభం దృష్ట్యా మరియు రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు భారీ వాహనాలు లారీలు,ట్రాక్టర్లు,రాకపోకలపై ప్రత్యేక ఆంక్షలు అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నియమాలను ప్రతి వాహనదారుడు కచ్చితంగా పాటించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు భారీ వాహనాల ప్రవేశాన్ని నియంత్రిస్తూ ఉదయం 8 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు భారీ వాహనాలకు పట్టణ పరిధిలో అనుమతి ఉండదని స్పష్టం చేశారు. నిర్ణీత సమయాలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే వాహనాలు నడిపేటప్పుడు లైన్ డిసిప్లిన్ పాటిస్తూ, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపరాదని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా డ్రైవింగ్ చేయడం, అనధికారిక పార్కింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని చెప్పారు. అవసరమైతే డ్రైవింగ్ లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. “మీ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలి. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత” అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ట్రాఫిక్ పోలీసులు ప్రజలను కోరారు.




# రైతులను నట్టేట ముంచుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## సీపీఐ (యం - యల్) న్యూ డెమోక్రసీ

నల్లగొండ బ్యూరో, జూన్ 6 (వార్తా వేదిక సూర్య )

సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నల్లగొండ జిల్లా ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నకిరేకల్ పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవన్ జిల్లా కార్యదర్శి సాగర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తూ వారిపై ఆర్థిక భారం మోపుతూ వ్యవసాయానికి దూరం చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఎరువుల ధరలు పెంచడం, వ్యవసాయ భూముల విలువలను సవరించుట, ఐకెపి సెంటర్లలో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం రైతుకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. అదేవిధంగా విద్యుత్ ప్రైవేటీ కరణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సూచనతో రాష్ట్ర ప్రభుత్వం 3వ డిస్కిమును ఏర్పాటు చేస్తున్నదన్నారు. ఆదాయం లేని, అప్పులతో ఆవిర్భవిస్తున్న ఈ డిస్కం రాబోయే కాలంలో రైతుల వద్ద నుంచి బిల్లులు వసూలు చేసె పరిస్థితి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 5, 25,000 పైగా గల ట్రాన్స్ఫార్మర్స్ కు స్మార్ట్ మీటర్లని పెట్టాలనేది ప్రధాన ఉద్దేశమని, క్రమంగా ప్రభుత్వం తను చెల్లించాల్సిన 16 వేల కోట్ల రూపాయల సబ్సిడీని చెల్లించకుండా రైతుల నుండి వసూలు చేసే కుట్ర దాగి ఉదన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు కాలంలో కరెంటును ప్రైవేటీకరణ చేయుటకు విద్యుత్ బోర్డును మూడు ముక్కలు చేసినట్లుగానే నేడు రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో పయనిస్తున్నాడన్నారు. కాబట్టి ఆనాడు జరిగిన పోరాటాలు మల్లొకసారి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో మూడున్నర లక్షల మంది రైతులు మూడు లక్షలకు పైగా ఉన్న బోర్లకు ఉచిత విద్యుత్ ఎగిరిపోయి బిల్లు కట్టే ప్రమాదం ఉన్నదన్నారు. కావున రైతులంతా సంఘటితంగా పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జ్వాలా వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పజ్జూరి ఉపేంద్ర, జిల్లా కార్యదర్శి బొమ్మిడి నగేష్, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల శంకర్, గజ్జి రవి, సత్తయ్య, వెంకటేశం, పవన్ అనిల్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

## డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ డీఈఓకు వినతిపత్రం

నల్లగొండ బ్యూరో, జూన్ 6 (వార్తా వేదిక సూర్య )



కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఉపశమనం కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) పి సుసింధర్ రావుకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ పెన్ను డ్రెస్సులు షూస్ మొదలగు అన్ని రకాల వస్తువులు కూడా ప్రవేట్ విద్యా సంస్థలలోనే అధిక ధరలకు అమ్ముతున్నారు జూన్ నెల వచ్చిందంటే తల్లిదండ్రుల గుండెల్లో గుబేలుపుడుతుంది లక్షల రూపాయలు అప్పుల పాలు అవుతున్నారు.విద్యను సేవా రంగంగా కాకుండా వ్యాపారంగా మార్చి లాభాపేక్షతో వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, జిల్లా నాయకులు ఎండీ బేగ్, అమనగంటి హరీష్ పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# మహేశ్వరం మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా బండ బిక్షపతి



**మహేశ్వరం జూన్ 6 వార్త వేదిక సూర్య :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మహేశ్వరం మండల ఉపాధ్యక్షుడిగా కోళ్లపడకల్ గ్రామానికి చెందిన బండ బిక్షపతిని నియమించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల యాదీశ్ ప్రకటించారు. శనివారం మహేశ్వరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. విద్యార్థి దశ నుంచే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లో చురుకుగా పనిచేసిన బండ బిక్షపతి, జాతీయవాద భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరి మండల స్థాయిలో పార్టీ అభివృద్ధి, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పార్టీ చేపట్టిన ప్రతి ఉద్యమంలో ముందుండి పనిచేసిన బిక్షపతి సేవలకు గుర్తింపుగానే పార్టీ నాయకత్వం ఆయనకు మండల ఉపాధ్యక్ష పదవిని అప్పగించినట్లు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజలతో మమేకమై పనిచేసే తీరే ఈ బాధ్యతకు కారణమని నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా బండ బిక్షపతి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో మండల ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ సీనియర్ నాయకత్వానికి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల యాదీశ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని బండ బిక్షపతికి శుభాకాంక్షలు తెలిపారు.

# అనాజిపురంలో చోరీ..

**- 12 తులాల వెండి , రూ.30 వేల నగదు అపహరణ .**





**మోత్కూరు, జూన్ 06 (వార్త వేదిక సూర్య):** మండలంలోని అనాజీపురం గ్రామంలో చోరీ జరిగిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. తాళం వేసి ఊరు వెళ్లిన ఇంటిని లక్ష్యంగా చేసుకొని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బాధితురాలు కొల్లు నర్సమ్మ తెలిపిన వివారాల ప్రకారం, నర్సమ్మ ఈనెల 2న మంగళవారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌లో ఉన్న తన కుమారుడు కొల్లు నర్సింగ్ వద్దకు వెళ్లింది. శనివారం ఉదయం గ్రామానికి తిరిగి చేరుకొని ఇంటి వద్దకు రాగామెయిన్ డోర్ తీసి ఉండడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తాళాలు కూడా తెరిచిఉన్నాయి. చోరీ జరిగిందని గ్రహించి, వెంటనే ఆమె గ్రామస్తులకు సమాచారంఇచ్చింది. గ్రామస్తుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇంటిని పరిశీలించారు. శుక్రవారం రాత్రి చోరీ జరిగి ఉండవచ్చుని ప్రాథమికఅంచనా కు వచ్చారు. ఈ చోరీ ఘటనలో బీరువాలు దాచి ఉంచిన 12 తులాల వెండి, సుమారు రూ.30 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు కొల్లు నర్సమ్మ తెలిపింది. బాధితురాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు ఎస్.ఐ కే.సతీష్‌కుమార్ విలేకరులకు తెలిపారు.

# హబీబుల్లగూడలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ




**మహేశ్వరం జూన్ 6 వార్త వేదిక సూర్య :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహేశ్వరం మండల పరిధిలోని హబీబుల్లగూడ గ్రామపంచాయతీలో శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జల సంరక్షణ, ప్లాంటేషన్ కార్యక్రమాలు, వనమహోత్సవం, ఆహార నిర్వహణ--ఆహార భద్రత, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, 'మన ఊరు--మన బాధ్యత' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించడం, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం, ప్రతి పంటకు పంటకుంటలు తవ్వుకోవడం, ప్రతి గ్రామంలో ఊట కుంటలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ప్రత్యేక అధికారి సంతోష్ కుమార్ గ్రామసభలో పిలుపునిచ్చారు. గ్రామస్థుల సహకారంతో గ్రామసభ విజయవంతంగా ముగిసింది. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కటిక జగదీష్, ఉప సర్పంచ్ రాజేందర్, పంచాయతీ సెక్రటరీ జంగయ్య పాల్గొన్నారు.

# పల్లెర్లలో ఘనంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు



**ఆత్మకూరు (ఎం), జూన్ 06, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నరేంద్ర గుప్తా ఎంపీటీసీ మల్లారెడ్డి ఉప సర్పంచ్ సారయ్య గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి వార్డ్ మెంబర్లు నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీడ నిలువ లేక..

# బస్సుల కోసం ఎండలోనే నిరీక్షణ

- చౌళ్లరామారం స్టేజీ వద్ద ప్రయాణికుల అవస్థలు...
- బస్ షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు..
- ప్రతి స్టేజీ వద్ద బస్సులు ఆపాలని ప్రజల డిమాండ్.



**మోత్కూరు, (అడ్డగూడూరు:) జూన్ 06 ( వార్త వేదిక సూర్య)** అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామ స్టేజీ వద్ద వలిగొండబిబితొర్రూరు ప్రధాన జాతీయ రహదారి--930(పీ)పై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీడ నిలువ లేక మండుతున్న ఎండల్లోనే గంటల తరబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. సకాలంలో బస్సులు రాకపోవడంతో పాటు వచ్చిన బస్సుల్లో ఎక్కువగా డీలక్స్, లగ్జరీ,ఎక్స్‌ప్రెస్ సర్వీసులే ఉండటంతో సాధారణ ప్రయాణికులు ప్రయాణించలేక పల్లెవెలుగు బస్సుల కోసం పడిగాపులు కాస్తున్నారు.

జాతీయ రహదారి విస్తరణ పనుల సందర్భంగా గతంలో ఉన్న బస్సు షెల్టర్‌ను తొలగించడంతో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కూడా లేకుండా పోయాయి. ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ వేసవి కాలంలో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు రహదారి పక్కనే నిలబడి బస్సుల కోసం వేచి చూడాల్సి వస్తోంది. తాగునీరు, కూర్చునేందుకు స్థలం, విశ్రాంతి కోసం నీడ వంటి ప్రాథమిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతానికి చౌళ్లరామారం స్టేజీ ప్రధాన రవాణా కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల 6 నుంచి 7 గ్రామాల ప్రజలు ఇక్కడికే వచ్చి బస్సులు ఎక్కాల్సి వస్తోంది. అయితే అనేక ఎక్స్‌ప్రెస్ సర్వీసులు గ్రామాల స్టేజీల వద్ద ఆగకపోవడంతో ప్రజలు అదనపు వ్యయంతో పాటు సమయాన్ని కూడా కోల్పోతున్నారు. అత్యవసర పనులు,వైద్య సేవలు, విద్యా అవసరాల కోసం ప్రయాణించే వారు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రయాణికుల సౌకర్యార్థం చౌళ్లరామారంతోపాటు, ప్రతి గ్రామాల స్టేజీల వద్ద శాశ్వత బస్సు షెల్టర్ నిర్మించడంతో పాటు తాగునీటి సదుపాయం, కూర్చునే ఏర్పాట్లు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎక్స్‌ప్రెస్, ఇతర సర్వీసులను ఆయా స్టేజీల వద్ద నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం చౌళ్లరామారం స్టేజీ వద్ద నెలకొన్న పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా రవాణా సౌకర్యాల కొరతకు అద్దం పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జాతీయ రహదారి పక్కన సర్వీసు రోడ్డు ప్రతి గ్రామ పరిసర సమీపంలో ఇరువైపులా సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తే సర్వీస్ రోడ్డు మీదుగా పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీస్ బస్సులు ఆపడం లేదని ప్రధాన రహదారిపై నిలబడి వేచి చూస్తుంటే ప్రమాదం జరిగే పరిస్థితులు నెలకొన్నాయని సర్వీస్ రోడ్డు గుండా బస్సులు వెళ్లాలని... ఆ దిశగా ఆర్టీసీ డ్రైవర్లకు తెలంగాణ రోడ్డు సంస్థ నుండి ఆదేశాలు జారీ చేయాలని, ప్రజల సౌకర్యార్థం మండలంలోని అన్ని గ్రామాల బస్ స్టేజి వద్ద బస్సులు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిళా సాధికారతలో పురుషుల పాత్రే కీలకం

**సర్వేపల్లిలో 'వీ లీడ్' ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు!**

**స్త్రీ, పురుషులు ఇద్దరూ సృష్టికి మూలస్తంభాలు**

**లీడ్స్ సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం!**



**ఆలేరు నియోజకవర్గం/వార్త వేదిక సూర్య :** పరిపాలన, సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు మహిళా సాధికారతలో పురుషులు భాగస్వాములు కావాలని లీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఏం) మండల పరిధిలోని సర్వేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం నాడు "మహిళా సాధికారతలో పురుషుల పాత్ర" అనే అంశంపై ఒకరోజు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. నీడ్స్, మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, బోస్కో సేవా కేంద్రం మరియు 'వీ లీడ్' ప్రాజెక్ట్ సౌజన్యంతో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ.. నిజమైన అభ్యుదయము అంటే సమాజంలో స్త్రీల అభివృద్ధి అని స్పష్టం చేశారు. మానవ జీవితంలో స్త్రీ, పురుషులు ఇద్దరూ సమాన భాగస్వాములని, సృష్టికి ఇద్దరూ రెండు మూలస్తంభాల లాంటివారని కొనియాడారు. స్త్రీకి తల్లిగా, సోదరిగా, భార్యగా కుటుంబంలో ప్రతి పురుషుడు పూర్తి మద్దతు పలికినప్పుడే.. మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించి సమాజంలో ముందంజలో ఉంటారని వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కెల శిరీష మాట్లాడుతూ.. గ్రామ సభల నుండి దేశ పరిపాలన వరకు మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలని, నిర్ణయాధికారాల్లో వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సామాజిక అవగాహన కార్యక్రమంలో సర్వేపల్లి గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్, నరసింహ, రాజు, వివిధ మహిళా సంఘాల లీడర్లు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర భద్రత సలహాదారు

# శివధర్ రెడ్డిని కలిసిన వెంకటేశ్వర్లు

**హైదరాబాద్ ,జూన్ 06 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర భద్రత సలహాదారు శివధర్ రెడ్డిని సీనియర్ జర్నలిస్ట్ ,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.. ఈ సందర్భంగా శివధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పటిష్టకు కట్టుదిద్ధమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో నేరాల అదుపునకు పోలీసులు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయన వెంట జర్నలిస్ట్ జంగారెడ్డి ఉన్నారు.

# వృద్ధాశ్రమంలో ప్రభుత్వ విప్ ఐలయ్య జన్మదిన వేడుకలు

**- వృద్ధులకు బ్రెడ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథరాజు భాస్కరుని!**



**మోటకొండూరు, జూన్ 06(వార్త వేదిక సూర్య ):-** తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు కేవలం హంగు ఆర్భాటాలకే పరిమితం కాకుండా సామాజిక సేవతో ఆదర్శంగా నిలిచాయి. ఐలన్న పుట్టినరోజును పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథరాజు భాస్కరుని ఆధ్వర్యంలో భువనగిరి మండలం రాయగిరి గ్రామంలోని




"సహృదయ అనాథ వృద్ధాశ్రమం"లో శనివారం నాడు మానవతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, అనాథలకు రఘునాథరాజు భాస్కరుని తన తోటి నాయకులతో కలిసి పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ని స్వయంగా మర్యాదపూర్వకంగా కలుసుకుని, శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘునాథరాజు భాస్కరుని మాట్లాడుతూ.. నిత్యం ప్రజాసేవలో ఉండే మన ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని, ఆలేరు నియోజకవర్గాన్ని మరింత ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆశ్రమంలోని వృద్ధులు, తాము మనసారా భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బాల్ద సిద్ధులు, భూమండ్ల వెంకటేష్, పెరెబోయిన కార్తీక్, కొల్లూరి నాగరాజు, కొల్లూరి హరిబాబు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన

**- కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు**




**మహేశ్వరం జూన్ 6 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కోహెడ లో 2284.32 కోట్ల భారీ నిధులతో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం అగ్రికల్చర్ అధికారి. ఏఈఓ ఆఫ్సియా బేగం, మహేశ్వరం పోలీస్ ఏ ఎస్ ఐ రమేష్, మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, పేయ్యాల దేవేందర్, ఏపూరి సాయిలు,కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, మహేశ్వరం గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు మోదిని విజయ్ కుమార్, తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 2 వ వార్డు ఇంచార్జ్ గదగుటి మహేందర్ ముదిరాజ్,14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, గ్రామ శాఖ ప్రచార కార్యదర్శి పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతే యాదయ్య, పేయ్యాల కృష్ణ, సేవియా నాయక్, మహేశ్వరం గ్రామ పెద్దలు కటికల శ్రీహరి ముదిరాజ్ , తదితరులు పాల్గొన్నారు,



# 'టాస్కా' ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా లోడి శంకరయ్య ఏకగ్రీవం

**- వయోధికుల హక్కుల రక్షణకు కట్టుబడి ఉంటాం: రాష్ట్ర, జిల్లా నాయకులు!**

**ఆలేరు నియోజకవర్గ /వార్త వేదిక సూర్య :-** ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా - ) నూతన మండల కమిటీ ఎన్నిక శనివారం నాడు ఏకగ్రీవంగా ముగిసింది. ఆత్మకూరు మండల పరిధిలోని వయోధికులు (సీనియర్ సిటిజన్లు) అందరూ మండల కేంద్రంలో సమావేశమై, జిల్లా మరియు రాష్ట్ర కమిటీ సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పూర్ణ చందర్ రాజు ,జిల్లా అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి దర్గాయి నర్సింగరావు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ వయోధికులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నేటి సమాజంలో వృద్ధులపై, వయోధికులపై వారసు ల నుండి జరుగుతున్న మానసిక, ఆర్థిక వేధింపులకు వ్యతిరేకంగా 'టాస్కా' గట్టిగా పోరాడుతు ందన్నారు. తల్లిదండ్రుల రక్షణ, సంక్షేమ చట్టం ప్రకారం ఆర్డీఓ నేతృత్వంలోని ట్రిబ్యునల్స్ ద్వారా వృద్ధులకు వేగంగా న్యాయపరమైన సహాయం, పరిష్కారాలు లభిస్తు న్నాయని, ఎవరూ అధైర్యపడకూడదని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ మండలంలో వయోధికుల సమస్యల పరిష్కారా నికి నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్ను కున్నారు,గౌరవ సలహాదారులు యాస పద్మారెడ్డి, పరకాల నర్సయ్య (గౌరవ అధ్య క్షులు), అధ్యక్షులు లోడి శంకరయ్య,ఉపాధ్యక్షులు 1) సుల్తాన్ పురుషోత్తం, 2) యాస బుచ్చిరెడ్డి ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి,అంబోజు ఎల్లయ్య ప్రచార కార్యదర్శి,బొబ్బల లాల్ రెడ్డి కోశాధికారి,మాడ నర్సయ్యకార్యవర్గ సభ్యులుగా దంతురి ఎల్లయ్య, మజ్జిగ నర్సయ్య, తౌటి హరినాథం, పెంట శాంతమ్మ, పంజాల మల్లేశం, సమ నర్సిరెడ్డి. ఈ కార్యక్రమంలో టాస్కా జిల్లా ఉపాధ్యక్షులు సాదినేని దశరథ, కరిపే నర్సింగరావు, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి, పి. రాములు మరియు మండల పరిధిలోని వయోధికులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
యాదాద్రి భువనగిరి
ఆదివారం, జూన్ 7, 2026
సంపుటి : 2, సంచిక : 18
Follow:

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ని దర్శించుకున్న ప్రముఖులు




**యాదగిరిగుట్ట జూన్ 6 (వార్త వేదిక సూర్య) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యుల ఆధ్వర్యంలో వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఏఈఓ జూశెట్టి కృష్ణ లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు మాధవాచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, సూపరిండెంట్ రాజన్ బాబు, ఎస్పీఎఫ్ ఏఎస్ఐ మాణిక్ ప్రభు, సిబ్బంది పాండు తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యం




**మోత్కూరు, జూన్ 06 ( వార్త వేదిక సూర్య );** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 3,4,5 వార్డులలో వార్డు సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోలుకొండ నర్సయ్య, వార్డు కౌన్సిలర్లు కొండ శోభ సుల్తాన్ స్వామి, వార్డు అధికారులు నిఖిల్, మహేష్, మున్సిపల్ మెస్మా సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ జన్మదిన వేడుకలు పాల్గొన్న మోత్కూరు కాంగ్రెస్ నాయకులు



**మోత్కూరు, జూన్ 06 ( వార్త వేదిక సూర్య):** యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలో శనివారం జరిగిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకల్లో మోత్కూరు కాంగ్రెస్ నాయకులు పాల్గొని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగాల సత్యనారాయణ ,జిల్లామాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ముషిపట్ల మాజీ సర్పంచ్ తండ సత్తయ్య , కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న , నాయకులు మెంట నగేష్ , యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ కుమార్, ఆలకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్స్, పెన్నులను స్వయంగా అయిలయ్య కు అందజేశారు. అయిలయ్య ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని జరుపుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

# విద్యార్థులకు పండ్లు , బిస్కెట్లు పంపిణీ



**మోత్కూరు, జూన్ 06 ( వార్త వేదిక సూర్య );** శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మెన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు చిన్నారులకు పండు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ,గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రచార కార్యదర్శి పాలోజు శేఖరాచారి,యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నెపు పవన్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.




# అట్టహాసంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు

**యాదగిరిగుట్ట జూన్ 6 (వార్త వేదిక సూర్య) :** పట్టణంలోని బీర్ల నిలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం నుండే అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.

జన్మదిన సందర్భంగా శ్రీ బీర్ల అయిలయ్య శనివారం ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని, రాష్ట్ర మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు.. తర్వాత యాదగిరిగుట్ట పట్టణంలోని బీర్ల నిలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో భాగంగా, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అర్చకులు బీర్ల అయిలయ్య కు ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులకు నిత్యావసర ఆహార సరుకులను పంపిణీ చేశారు.అనంతరం రాష్ట్ర, ఆలేరు నియోజకవర్గం, నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా కొనసాగాయి. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ క్రేన్



గజమాలతో బీర్ల అయిలయ్య ను ఘనంగా సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



రక్తదాన శిబిరం నిర్వహించగా, పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ



చేసి వారి విద్యాభివృద్ధికి తన సహకారాన్ని తెలియజేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు బీర్ల నిలయం వద్ద అభిమానులు, ప్రజలు, కార్యకర్తల రాకపోకలతో ఆ ప్రాంతం జనసంద్రంగా మారింది. జన్మదిన వేడుకలు ఆనందోత్సాహాల మధ్య వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమంలో మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ , మహిళా కమిషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభారాణి , అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి , ఆర్డీవో కృష్ణారెడ్డి , వివిధ మండలాల సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంగన్వాడి పాఠశాలలు బలోపతానికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే సామేల్**

**మోత్కూరు, జూన్ 06 ( వార్త వేదిక సూర్య):** అంగన్వాడి పాఠశాలలు బలోపతానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శనివారం మండలంలోని దత్తప్పగూడెం అంగన్వాడి సెంటర్ 01 నూతన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి వస్తువును పిల్లలకు బాలింతలకు, గర్భిణీలకు అందేలా సూపర్వైజర్లు చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం లను




అందజేశారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ నర్సింగరావు, తహశీల్దార్ పి. జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్, ఏఈ.శివ, సిడిపిఓ నాజీ సూపర్వైజర్ జ్యోతి, స్థానిక సర్పంచ్ గుండు యాదగిరి, ఉప సర్పంచ్ ఇటికాల ఎల్లమ్మ, ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, అంగన్వాడీ ఇంచార్జి టీచర్ స్వప్న ,పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అయిలయ్యకు ఘన సత్కారం

**- పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్**



**ఆత్మకూరు (ఎం), జూన్ 06, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆత్మకూరు (ఎం) మండల ఓబీసీ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భారీ రోజా పూల గుచ్ఛాన్ని అందజేసి, భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రజా నాయకులు బీర్ల అయిలయ్య అని కొనియాడారు. ప్రభుత్వ విప్ హోదాలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచుతూ ప్రజల గుండెల్లో నిలిచారని, భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో మండల వ్యాప్త ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు**

**మోటకొండూరు, జూన్ 06 (వార్త వేదిక సూర్య):–** తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు మోటకొండూరు మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్య అత్యంత కోలాహలంగా జరిగాయి. గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు నూనెముంతల సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో బీర్ల ఐలన్న చిత్రపటం ముందు భారీ కేక్‌ను కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ జై కాంగ్రెస్, జై బీర్ల ఐలన్న అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ మరియు నాయకులు మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ, సామాన్య ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యమవుతూ ప్రజల గుండెల్లో చెరగని మన్ననలు పొందుతున్నారన్నారు. ఐలన్న నాయకత్వంలో ముత్తిరెడ్డిగూడెంతో పాటు మోటకొండూరు



మండలం అంతా మరింత వృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, భగవంతుడు వారికి నిండు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన సంబరాల్లో ముత్తిరెడ్డిగూడెం స్థానిక సర్పంచ్ బుడిగె బాలరాజు గౌడ్, ఉప సర్పంచ్ మంచాల వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ కొమ్మగాని ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాద శశిధర్ రెడ్డి, బొడిగె బిక్షపతి, పంతుల భూపాల్, కంచర్ల మధు, మద్రిపెల్లి శ్రీనివాస్, నీల పెద్ది రాజు, ఆడెపు శ్రీరాములు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసంపూర్తి కల్వర్టులతో ప్రమాదాల ముప్పు..

**- పనులు వేగవంతం చేయాలని వాహనాదారులు వేడుకోలు**

**మోత్కూరు, జూన్06 (వార్త వేదిక సూర్య):** మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో వలిగొండబిబితొర్రూరు జాతీయ రహదారి (ఎన్‌హెచ్–930పీ) విస్తరణ పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాల ముప్పు పెరుగుతోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా రెండు లేన్ల రహదారిగా విస్తరిస్తున్న ఈ హైవేపై కొన్ని ప్రాంతాలల్లో పనులు అసంపూర్తిగా వదిలేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. దత్తప్పగూడెం అనాజిపురం గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు



నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో రహదారిపై ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనల ప్రకారం డాంబర్ (బి.టి).రోడ్డుకు ఆనుకొని మూడు అడుగుల మేర మట్టి రహదారి ఏర్పాటు చేసి, దానికి అవతల కల్వర్టు వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, సంబంధిత కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఉన్న పాత కల్వర్టులను తొలగించకుండా అలాగే వదిలేయడంతో అవి రహదారికిహొత్తుడ్డుగా అర అడుగుఎత్తులో కనిపిస్తున్నాయి. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు దారి ఇచ్చే సమయంలో వాహనదారులుహారహదారి దిగేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని వారు చెబుతున్నారు.ఇదే హైవేపై సూచిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక గుర్తులు సరైన స్థాయిలో ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రక్కన ఉన్న పాలడుగు గ్రామంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, పలువురు ప్రాణాలు కోల్పోయారని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం అసంపూర్తిగా ఉన్న కల్వర్టుల కారణంగా ఎప్పుడైనా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, మరిన్ని ప్రాణనష్టాలు జరగకముందే అధికారులు స్పందించి ఈపనులను తొందరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**